



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 12 జనవరి 2026


# ముగ్గుల మురిపెం.. సంక్రాంతి సంబరం!

- ఏదులాపురంలో అట్టహాసంగా 'ముగ్గుల పోటీలు'
- తండోపతండాలుగా తరలివచ్చిన 825 మంది ఆడపడుచులు,- సృజనాత్మకతకు అద్దం పట్టిన రంగురంగుల రంగవల్లులు
- విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి దంపతులు, ఎంపీ రఘురాం రెడ్డి
- వృద్ధురాలి ఉత్సాహానికి మంత్రి ఫిదా.. ప్రత్యేక నగదు పురస్కారం






**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :**

తెలుగు లోగిళ్లలో సంక్రాంతి వెలుగులు ముందే వచ్చాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు కనులవిందుగా సాగాయి. మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సాయి ప్రభాత్ నగర్‌లో జరిగిన ఈ మెగా పోటీలకు మహిళా లోకం పోటెత్తింది. ఏకంగా 825 మంది మహిళలు రంగురంగుల రంగవల్లులతో ఏదులాపురం వీధులను ఇంద్రధనుస్సులా మార్చేశారు.

**అబ్బురపరిచిన సృజనాత్మకత**

మహిళలు కేవలం ముగ్గులు వేయడమే కాకుండా, వాటిలో సామాజిక అంశాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను చొప్పించి తమ సృజనాత్మకతను చాటారు. రైతన్నకు భరోసా, మహిళా రక్షణ వంటి అంశాలను ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు

2లో

## మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభానికి

# రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలి...

-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
-రైతులు లాభ సాటి ఆయిల్ పంప్ పంట సాగు వైపు దృష్టి సారించాలి
-రాములుతండా నుంచి చింతగుర్తి కొర్లబోడు తండా క్రాస్ రోడ్డు వరకు 2.5 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభానికి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి, సోమవారం రఘునాథపాలెం మండలంలో రాములు తండా నుంచి చింతగుర్తి కొర్లబోడు తండా క్రాస్ రోడ్డు వరకు 2.5 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామానికి 10 లక్షల రూపాయల గ్రాంట్ అందిస్తామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట మేరకు గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళలకు ప్రభుత్వం నాణ్యమైన చీరలను ఉచితంగా పంపిణీ చేసిందని, పెద్ద వయస్సు గల మహిళలకు ప్రత్యేకమైన డిజైన్ అందించామని అన్నారు. సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన మంచుకొండ ఎత్తిపోతల పథకం పూర్తయిందని, ఆ ప్రాజెక్టు క్రింద నీళ్ళు వదిలే కార్యక్రమానికి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని మంత్రి పిలుపు నిచ్చారు. మండలంలో 3వ పంటకు సైతం సాగునీరు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, రైతులు పెద్ద

# డీసీసీ అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్న ప్రమాణ స్వీకారం

-ముఖ్య అతిధులుగా పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రామ సహాయం
-శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, ఎఫ్.డిసి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య






**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్) -**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా తోట దేవిప్రసన్న ప్రమాణ స్వీకార కార్యక్రమం పట్టణ ంలో ఘనంగా జరిగింది. సోమవరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సభకు ముఖ్య అతిధులుగా హాజరైన రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, సమక్షంలో తోట దేవిప్రసన్న ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా దేవి ప్రసన్న నియామకం కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్లే స్థానిక ఎన్నికల్లో ప్రజలు పార్టీకి మద్దతు ఇచ్చారని

సూర్య
www.suryaa.com

మంగళవారం 13 జనవరి 2026

## మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభానికి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలి...

మొదటిపేజీ తరువాయి

ఎత్తున పామాయిల్ పంట సాగు చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటతో రైతులకు మంచి లాభాలు వస్తాయని, అంతర్ పంటల క్రింద కూర గాయలు, పత్తి, పప్పులు సాగు చేసుకోవచ్చని తెలిపారు. లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి రఘునాధపాలెం మండలంలో రోడ్లు వేయిస్తుం దని అన్నారు. మండలంలో రోడ్ల కనెక్టివిటీ పెరగడం వల్ల ప్రజలం దరికీ చాలా ఉపయోగం జరుగుతుందని తెలిపారు. 2.5 కోట్లతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను గ్రామస్తులు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ ఎక్కడ ఎటువంటి పొరపాటు జరిగిన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని రావాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, రాములు తాండ సర్పంచ్ బానోతు వెంకట్రాం, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల మురిపెం.. సంక్రాంతి సంబరం!

ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**విజేతలకు 'నగదు' కానుకలు**

పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి: లక్ష్మీప్రసన్న (రూ. 30,000), ద్వితీయ బహుమతి: ఎన్. విజయ (రూ. 25,000), తృతీయ బహుమతి: కె. నిర్మల (రూ. 20,000), నాల్గవ, ఐదవ: వి. నాగమణి (15వేలు), వి. రమాదేవి (10వేలు), 6 నుంచి 10 స్థానాల్లో నిలిచిన వారికి తలా రూ. 5,000 అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ అందరి ఆశీస్సులు కోరుకుంటున్నాను. ఈ ముగ్గుల పోటీలు మన సంస్కృతికి అద్దం పడుతున్నాయి. 80 ఏళ్ల దాటిన వృద్ధురాలు కూడా ఈ వయస్సులో పోటీలో పాల్గొనడం చాలా గొప్ప విషయమని ప్రశంసిస్తూ ఆమెకు ప్రత్యేకంగా రూ. 2 వేలు బహుమతిగ ఇచ్చారు. 11 నుంచి 20 స్థానాల వారికి రూ. 2వేలు చొప్పున, 21 నుంచి 30 స్థానాల వారికి ప్రత్యేక బహుమతులు అందజేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, బానోత్ హరి, బానోత్ సునీల్, దివ్య, కిషోర్, బానోత్ ప్రసాద్, బోడె వెంకన్న, తమ్మినేని నవీన్, అంబటి సుబ్బారావు, కొంక స్వరూప్ చౌదరి, మేదర మెట్ల వెంకటేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు, బుచ్చయ్య, శీను కాంగ్రెస్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## తుదిఓటర్ల జాబితా విడుదల

**కల్లూరు**



**జనవరి12(సూర్య న్యూస్)** కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎం. రామచంద్రరావు సోమవారం నాడు ముసాయిదా ఓటర్ల తుది జాబితాను అధికారికంగా విడుదల చేశారు. ఈ జాబితా ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 18,866గా నమోదు కాగా . ఓటర్ల వివరాలను పారదర్శకంగా వెల్లడించడమే లక్ష్యంగా, ఓటర్ల జాబితాలో వచ్చినటువంటి అభ్యంతరాలను పరిశీలించి ఈ ముసాయిదాను సిద్ధం చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు , 40 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా ఓటర్ల వివరములు మొత్తం 18,866 ఓటర్లలో మహిళలు 9,785 మంది ఉండగా, పురుష ఓటర్ల సంఖ్య 9,081గా తెలపటం జరిగింది. ప్రకటన వెలువడిలో మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, వార్డ్ ఆఫీసర్స్ , బిల్ కలెక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు...

# డీసీసీ అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్న ప్రమాణ స్వీకారం

మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, పదవులు కల్పిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లో కొత్త, పాత తేడా లేదని అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. భద్రాద్రి జిల్లాకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరావు తో పాటుగా తాను ఉన్నానని, తమ మధ్య ఎటువంటి విభేదాలు లేవన్న ఆయన పార్టీని నమ్ముకుని కష్టాల్లో ఉన్నపటికీ కన్నీరు పెట్టుకుంటూ జెండాని వదలకుండా పోరాటం చేసిన కాంగ్రెస్ కార్యకర్తకి అండగా ఉంటానని, మీ ఇంటి పెద్దకొడుకుగా మీ తమ్ముడుగా అండదండలుగా ఉంటానన్నారు. ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రేమను మరింత పెంచుదామని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేద్దామని స్థానిక సంస్థ ఎన్నికలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజల దీవెనలతో మంచి ఫలితాలు వచ్చాయని భవిష్యత్తులో రానున్న కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలు రానున్నాయన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో చాలా విశాలమైన కార్పొరేషన్ గా ఏర్పడిందదని కొత్తగూడెం కార్పొరేషన్ మీద మూడు రంగుల మువ్వన్నెల జెండాని ఎగరవేసే బాధ్యత నాయకులతో పాటు కార్యకర్తలదని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న మాట్లాడుతు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, ఎంపీలు రామసహాయం రఘు రాంరెడ్డి, పోరిక బలరాం, సహకారంతో భద్రాద్రి జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతో అభివృద్ధి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పనిచేస్తానన్నారు.

పీసీసీ జనరల్ సెక్రటరీ మోత్కురి ధర్మారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఉపాధ్యక్షులు గడ్డం రాజశేఖర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, ఓబీసీ చైర్మన్ అల్లాడి నర్సింహారావు, మైనారిటీ సెల్ చైర్మన్ మహబూబ్ ఖాన్, ఎస్టీ సెల్ రవి, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, గడిపల్లి కవిత, ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్, ఎస్సి సెల్ కన్వీనర్ జెబి శౌరి, జిల్లా మహిళ కాంగ్రెస్ కార్యదర్శి పొదిలి జ్యోతి, సుజాతనగర్ మండలాధ్యక్షులు చింతలపూడి రాజ శేఖర్, సోషల్ మీడియా వీరాపురం లక్ష్మణ్, నాయకులు కోనేరు చిన్ని, విజయబాయి, జెవిఎస్ చౌదరి, వీరబాబు, సోమిరెడ్డి, వివిఎన్ కొండా స్వామి, తాజా మాజీ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, మండల-పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ఈయూఐ, ఐఎన్టీయూసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెరుగుతున్న నిర్బంధం - మారిన దోపిడీ తీరు

### -పురోగమనంలో కమ్యూనిస్టులు

### -చారిత్రక మలుపుగా ఖమ్మం సభ,-మీడియా సమావేశంలో కూనంనేని

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**




బిజెపి పాలనలో నిర్బంధం పెరుగుతుందని బూటకపు ఎన్ కౌంటర్ల పేరుతో ఒక పక్క హతమారుస్తూ మరో పక్క ప్రశ్నించే వారిని అర్బన్ నక్సల్స్ పేరుతో నిర్బంధాలకు గురి చేస్తున్నారని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కడం ద్వారా అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలని బిజెపి భావిస్తుందని కూనంనేని తెలిపారు. ఖమ్మంలో జనవరి 18న జరగబోయే సభ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఓ మైలురాయిగా నిలవనుందని ప్రజా ఉద్యమాలకు కీలక మలుపు కానుందని ఆయన తెలిపారు. సోమవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ వందేళ్ల పోరాట చరిత్ర ఏ పార్టీకి లేదన్నారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆ తర్వాత తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు కీలక భూమిక పోషించారని ఆయన తెలిపారు. సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారన్నారు. దేశంలో రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థి, యువజనులు, ఉద్యోగులు, ఇప్పటి సాఫ్ట్వేర్లు సహా ఎవరికి అన్యాయం జరిగినా వారి పక్షాన ఆలోచించేది. ఆందోళన చేపట్టేది కమ్యూనిస్టులేనన్నారు. దోపిడీ, పీడన వివక్షలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడుతున్నారన్నారు. ఇప్పుడు దోపిడీ తీరు మారిందని ఒకప్పుడు బ్లాక్ కాలర్ నేరాలు ఉంటే ఇప్పుడు వైట్ కాలర్ నేరాలు పెరిగిపోయాయని మనిషిని మనిషిగా నిలబెట్టి సర్వం దోచుకోవడం జరుగుతుందన్నారు. నవీన దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని కూనంనేని స్పష్టం చేశారు. కమ్యూనిస్టులకు నిర్బంధాలు కొత్త కాదని ఆవిర్భావం నుంచి నిర్బంధాలను ఎదుర్కొంటుందని ఆయన తెలిపారు. నిర్బంధాలు పెరిగిపోతున్నాయని పాలకులు ఎవరైనా ఒకే వైఖరిని అవలంభిస్తున్నారని హక్కులను హరిస్తూ స్వేచ్ఛను దూరం చేస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టులు పురోగమిస్తున్నారని పెట్టుబడిదారి దేశం అమెరికా నడిబొడ్డున యువత సోషలిజాన్ని కాంక్షిస్తూ ప్రదర్శనలు నిర్వహిస్తుందంటే ప్రపంచ ప్రజల్లో వస్తున్న మార్పును గమనించవచ్చునని ఆయన తెలిపారు. అనేక దేశాలలో కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తున్నారని ఇది పురోగమనానికి సూచిక అన్నారు. భారతదేశంలో సైతం కమ్యూనిస్టుల ఐక్యత పురోగమించవచ్చునని సిపిఐ భావిస్తుందని ప్రజలు సైతం కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావాలని కోరుకుంటున్నారన్నారు. సీట్లు, ఓట్లలో వెనకబడిన కమ్యూనిస్టులు ఎప్పుడు సంస్థాగతంగా బలహీనపడలేదని కూనంనేని తెలిపారు. ఇప్పటికీ బలమైన ఉద్యమ నిర్మాణాలు చేయగలిగిన సత్తా దమ్ము కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు ఆర్థిక అంతరాల నేపథ్యంలో కమ్యూనిస్టుల అవసరం మరింత పెరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో వందేళ్ల పోరాట చరితను నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు ప్రజలను సంసిద్ధులను చేసేందుకు జనవరి 18న ఖమ్మంలో చారిత్రక సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు సౌహార్ద సందేశాలు ఇచ్చేందుకు దేశ విదేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కూడా హాజరుకానున్నారని ఆయన తెలిపారు. 20నభారతదేశం వామపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సెమినార్లో ప్రధాన వామపక్షాల నేతలు డి. రాజా, ఎంఏ బేబీ, దీపాంకర్ భట్టాచార్య, మనోజ్ భట్టాచార్య, జి. దేవరాజన్ తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. సిపిఐ జాతీయ కార్యవర్గ కౌన్సిల్ సమావేశాలు మూడు రోజులు ఖమ్మంలో జరగనున్నాయని తెలిపారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సేవ ద్వారానే సంతృప్తి..... హైకోర్టు న్యాయవాది సి వి సతీష్

**-ఆదివాసీలకు సంక్రాంతి కానుకలు పంపిణీ**

**-నేటి యువతకు ఆదర్శం సి వి సతీష్ కుమార్**

**-తాత, తండ్రి బాటలో సేవా కార్యక్రమాలు**





**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-**

పేద ప్రజలకు సహాయం చేయడం ద్వారానే ఆత్మసంతృప్తి కలుగుతుందని హైకోర్టు న్యాయవాది, దేవాదాయ శాఖ స్టాండింగ్ కౌన్సిల్ నెంబర్ చింతలచెర్వు సతీష్ కుమార్ అన్నారు. చర్ల మండలం పరిధిలోని మారుమూలన ఉన్న వీరాపురం గ్రామ ఆదివాసీలకు చింతలచెర్వు వెంకటాద్రి, సివికే రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం 30 వేల విలువ కలిగిన రగ్గులు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిధులు మాట్లాడుతూ ఎంతో పని ఒత్తిడి ఉండే న్యాయవాద వృత్తిలో ఉండి కూడా తన సొంత ప్రాంతానికి సేవ చేయాలని సదుద్దేశంతో తన తాత ..స్వతంత్ర సమరయోధుడు, తామ్రపత్ర గ్రహీత చింతలచెర్వు వెంకటాద్రి, తండ్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సివికే రావు ల స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సమయంలో మండలంలోని మారుమూల గ్రామాన్ని ఎంపిక చేసుకొని అక్కడి ఆదివాసీలకు రగ్గులు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం ఆనవాయితీగా చేసుకున్న న్యాయవాది సతీష్ కుమార్ మండల ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. ఇవే కాకుండా మండల పరిధిలోని పలు సమస్యలను ఆయన తనదైన శైలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తున్నారని, ఆ ప్రయత్నాలు చాలా వరకు విజయం సాధించాయి అన్నారు. ప్రభుత్వ పెద్దలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో నిధులను తీసుకువచ్చి అంతర్గత రహదారులు, పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పన వంటి ఎన్నో కార్యక్రమాలు చేశారని కొనియాడారు. సేవాగుణంలో తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడు సివి సతీష్ కుమార్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం న్యాయవాది సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని, ఏ స్థాయిలో ఉన్న సొంత ఊరిని మరవద్దనే తాత,తండ్రి మాటలు తనకు శిరోధార్యం అన్నారు. చర్ల మండలంలో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తున్నానన్నారు. ముఖ్యంగా ఆదివాసీలను వలసవాదులుగా పేర్కొంటూ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడం వల్ల పిల్లల భవిష్యత్తు అంధకారంగా మారుతున్నదని, వారికి కుల ధృవీకరణ పత్రాలు ఇప్పించేందుకు తన సొంత ఖర్చులతో ఆదివాసీల తరఫున న్యాయపోరాటం చేస్తున్నానని త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. వీరాపురం గ్రామానికి రహదారి సౌకర్యం లేక అక్కడి ఆదివాసీలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్నానని, అటవీ శాఖ మంత్రి తో మాట్లాడి రహదారి వచ్చేలా కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కల్మషం లేని స్వచ్ఛమైన మనసులు గల ఆదివాసీలకు సంక్రాంతి కానుకలు ఇవ్వడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. ఎంతో ప్రయాస కోర్చి తమ గ్రామానికి వచ్చి తమకు వితరణను అందించిన న్యాయవాది సతీష్ కుమార్ కు వీరాపురం ఆదివాసీలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, తడికల లాలయ్య, చింతూరి వెంకట్రావు, గుండెపూడి భాస్కరరావు, వార్డు నెంబర్ లక్ష్మి, యూత్ కాంగ్రెస్ నాయకుడు చీమకుర్తి సాయిచరణ్, పొగాకు సత్తిబాబు, పొడియం కోస పాల్గొన్నారు.

# మేకల లతకు తెలుగు సాహిత్య గాన మంజూరి పురస్కారం...



**భద్రాచలం ఆర్సి, సూర్య(మేజర్న్యూస్)-**

భద్రాచల పట్టణంలోనీ శ్రీ సీతారామ కమ్మవారి సేవాసమితి కాకతీయ గ్రాండ్, కరకట్ట రోడ్డు భద్రాచలం. నందు సాహితి సాంస్కృతిక రంగంలో ఒక ప్రభంజనం సృష్టిస్తున్న జాతీయస్థాయి ఐఎస్ఓ గుర్తింపు పొందిన తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జానపద సంక్రాంతి నృత్య సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జాతీయ కవి సమ్మేళనం,సినీ సంగీత విభావరి తెలుగు సాహిత్య గాన మంజూరి పురస్కారం మేకల లతకు దక్కటం. పలువురు ఆనంద వ్యక్తం చేశారు. అనంతరం, ఆమె మాట్లాడుతూ జానపద సంక్రాంతి నృత్య సంబరాల కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నన్ను గుర్తించి అవార్డును అందించినందుకు సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాక్షరయ, గొళ్ల భూపతి రావు ప్రముఖులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన నగరపాలక కమిషనర్



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-**

తెలంగాణ మున్సిపాలిటీల చట్టం - 2019లోని సెక్షన్ 11, 12 ప్రకారం, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా, నగరపాలక సంస్థ కమిషనర్ సోమవారం ఓటర్ల జాబితా విడుదల చేసారు. కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని 60 డివిజన్ లకు సంభందించిన తుది ఓటర్ల జాబితా (డివిజన్ వారిగా) ను ప్రచురించారు.

ఈ తుది ఓటర్ల జాబితా నగరపాలక సంస్థ కొత్తగూడెం కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, రెవిన్యూ డివిజినల్ కార్యాలయం, అదనపు కలెక్టర్ ( ఎల్ బిస్) కార్యాలయములో అందుబాటులో ఉన్నట్లు కమిషనర్ సుజాత పేర్కొన్నారు. కొత్తగూడెం నగరపాలక సంస్థ పరిధిలోని మొత్తం 60 డివిజన్ సంభందించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం ఓటర్ల సంఖ్య స్త్రీలు : 70,314, పురుషులు : 64,431, ఇతరులు : 30 మొత్తం ఓటర్లు 135775 కార్పొరేషన్ పరిధిలో ఉన్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రజలు తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించి, ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

# ఘనంగా స్వామి వివేకనంద 164 వ జయంతి వేడుకలు

**-స్వామి వివేకనంద ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయ్యాలి...**

**-వివేకనంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకం...**

**-భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య....**



**భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )-**

స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎం వి ఐ) సంగం వెంకట పుల్లయ్య అన్నారు. సోమవారం స్వామి వివేకనంద 164 వ జయంతి వేడుకలు భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో(ఎం వి ఐ) సంగం వెంకట పుల్లయ్య నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తేజితులను చేయడం ద్వారా జాతి భద్రంగా ఉంటుందని వివేకానందుడు ప్రవహించారని, అయన చేసిన బోధనలను నేటి యువత ఆచరించాలన్నారు. వివేకనంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.. స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు.. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని యువతి యువకులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శవంతంగా నిల్వాలని ఆయన సూచించారు.. జాతి భాష, కుల, మత, వర్ణ, లింగ, జాతి, భాషా ప్రాధ్యాయ భేదాలు అన్నిటిని పాటింప చేసి మనిషిని మనిషిగా చూడాలని సంఘసంస్కర్త సమాజ సేవకుడు వివేకనంద సూచించారని అయన గుర్తు చేశారు. విద్య సమాజ వికాసం ఆధ్యాత్మిక విలువలను సమాజంలో పెంపొందించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు.. ప్రస్తుతం సమాజంలో యువత ప్రపంచీకరణ నేపథ్యంలో అనేక అస్తవ్యస్త జీవన శైలితో యువత పెడ త్రోవ పడుతుందని, నేటి యువతీ వివేక కలలుగన్న దేశాన్ని స్థాపించాలని యువత కలిసికట్టుగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చు అని, స్వామి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మారుతీ నర్సింగ్ కాలేజీల అధినేత డా, ఎల్, కాంతారావు పంచాక్షరయ్య, మాజీ జెడ్పిటిసి కుంజ ధర్మ, పెద్దలు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేట మున్సిపాలిటీ ఓటర్ల తుది జాబితా విడుదల



**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-**

అశ్వరావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు ఆధ్వర్యంలో ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఎన్నికల ఓటర్ల తుది జాబితాను ప్రచురించారు. ఈ సందర్భంగా కమిషనర్ బి నాగరాజు మాట్లాడుతూ అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులకు గాను 16850 ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషులు 8085, స్త్రీలు 8761, ఇతరులు 04 గా ఉన్నారని పేర్కొన్నారు.

# గుండాల సీఐగా తిరుపతి బాధ్యతలు స్వీకరణ



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- గుండాల సీఐగా యస్ తిరుపతి సోమవారం గుండాల పోలీస్ స్టేషన్లో బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ సీఐగా విధులు నిర్వర్తించిన లోడిగ రవీందర్ గార్ల, బయ్యారం సీఐగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన సీఐ తిరుపతి మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని కొనసాగిస్తానని, శాంతిభద్రతల విషయంలో ప్రజలు సహకరించాలని ఏదైనా సమస్య ఉన్నట్లయితే నేరుగా కలవాలని సూచించారు.

# ఎర్రజెండా పిలుపు ఖమ్మానికి కదలిరండి!




-సిపిఐ జిల్లా సెక్రటరీ షాబీర్ పాషా.
-వందేళ్ల కమ్యూనిస్టు గర్జనకు అశ్వాపురం నుంచి భారీ జనప్రవంతం!
-ఉద్యమాల గడ్డ నుంచి మళ్లీ ఎర్రజెండా ఎగరాలి
-కమ్యూనిస్టు పార్టీ అంటే పేదల గొంతుకే గుర్తింపు
-ఉద్యమాల గడ్డ నుంచి ఎర్రజెండా శంఖారావం

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-**
మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో ఎడవెల్లి కమలాకర్ అధ్యక్షతన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్రను ఘనంగా జరుపుకునేందుకు ఖమ్మంలో నిర్వహించనున్న శతాబ్ది సభకు అశ్వాపురం మండల వ్యాప్తంగా ప్రజలు కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభ ఒక వేడుక మాత్రమే కాదని, పేదల సమస్యలపై పోరాటానికి నాంది అని స్పష్టం చేశారు. ఈ ప్రాంతం కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా నిలిచిందని, భూమి పోరాటాలు, కూలీల ఉద్యమాలు, ప్రజాసమస్యలపై జరిగిన అనేక పోరాటాలకు అశ్వాపురమే సాక్ష్యమని సాబీర్ గుర్తు చేశారు. ఎర్రజెండా అంటే పేదల పార్టీ అనే భావనను ప్రజల్లో నాటిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందన్నారు. వందేళ్ల పార్టీ చరిత్రను గుర్తు చేసుకుంటూ, రాబోయే రోజుల్లో మరింత దూకుడైన ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఖమ్మం శతాబ్ది సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని తీర్మానించారు. ఇంటింటా ప్రచారం చేపట్టి, ప్రజలను సభకు తీసుకువచ్చే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కమటంవెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి అనంతలేని సురేష్, సురేందర్ రెడ్డి, పవన్ సాయి, పైగడిపల్లి జంపయ్య, దంతల జగదీష్, దండి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్. జె హవాయ్ స్టోర్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి





**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-**
ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధార పడకుండా వ్యాపార రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి పొంగులేటి అన్నారు. ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, షాప్ యజమాని ఎండి జునైద్ ఆహ్వానం మేరకు కొత్తగూడెం రామవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన హవాయ్ స్టీల్ స్టోర్ ను రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్టోర్ ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ నిర్వాహకులు స్వయం ఉపాధితో పాటు మరికొందరికి ఉపాధి కల్పించాలన్నారు. యువత తమకు నచ్చిన రంగాలలో శిక్షణ తీసుకున్నట్లయితే బ్యాంకులో రుణాలను మంజూరు చేస్తుందని తద్వారా చిన్న, మధ్యతరహా, భారీ వ్యాపారాలను చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యువత నేటి కాలానుగుణంగా అన్ని అన్ని రకాల నైపుణ్యాలను కలిగి ఉండాలని, యువత తమలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి తమకు నచ్చిన రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కోనేరు సత్యనారాయణ, కంచర్ల చంద్రశేఖర రావు, కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టియుసి, పిట్ సెక్రటరీ లు, సెంట్రల్ కమిటీ, బ్రాంచ్ కమిటీ, ట్రెజరర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళనాయకురాళ్లు, పాల్గొన్నారు.

## బసవతారక కాలనీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు.




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-**
పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల ,ఎన్ ఎస్ ఎస్ శీతాకాల శిబిరం లో 5వ రోజు భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రామింగ్ ఆఫీసర్ రవీంద్ర బాబు నిర్వహణలో బసవతారక కాలనీ లోని ప్రజానీకానికి జగన్నాధపురం పి హెచ్ సి డాక్టర్ రాజు నేతృత్వంలో సోమవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్రమంలో రాజు, వారి టీమ్ వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వారికి మెడికల్ చెక్ అప్ క్షుణ్ణంగా చేశారు. అవసరమైన సలహాలు, మందులు సరఫరా చేశారు. వారికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈ టీం వారితో చక్కటి తోడ్పాటు అందించి అసహాయకులందరికీ ఆసరాగా నిలబడి వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని డాక్టర్ అభినందించారు . విద్యార్థులకు ఇటువంటి ఇటువంటి సమాజ స్ఫూర్తినిచ్చే ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమం చక్కటి ఉద్దేశంతో నిర్వహించబడు తుందని ఇందుకు చొరవ చూపిన కళాశాల ప్రిన్సిపల్ శంకర్ స్ఫూర్తిని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బసవతారక కాలనీ గ్రామ సర్పంచ్ జరుపుల కాశమ్మ దగ్గరుండి చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, అధ్యాపకులు నిస్సార్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు మొదటి అవగాహన కార్యక్రమం

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**
కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన సర్పంచ్ లతో మొదటి ఆహ్వన సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికైన అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సర్పంచ్ విధులు, బాధ్యతలు, పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారం గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ప్రత్యేకించి ప్రభుత్వం 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని త్వరలో ఏర్పాటు చేస్తుంది. ఈ శిక్షణ కార్యక్రమానికి అందరూ తప్పకుండా హాజరై పూర్తి అవగాహనతో గ్రామపంచాయతీలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకుపోవాలని సూచించారు. ఈ సమావేశంలో కార్యాలయ సూపర్డెంట్ సుధాలక్ష్మి, ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీవో పోరండ్ల రంగా, ఏపిఎం మీరాబి తదితరులు పాల్గొన్నారు.



## గృహజ్యోతి ద్వారా లబ్ధి పొందిన వివరాలు వెల్లడి



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-**
గృహజ్యోతి, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు నూతన సంవత్సరం, సంక్రాంతి త్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. తమ గ్రీటింగ్స్ ద్వారా ప్రజలకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈబీ వెంకటరత్నం, ఏఈ కె వెంకటేశ్వర్లు, సబ్ ఇంజనీర్ ఎం శివశంకర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు. గృహజ్యోతి లబ్ధిదారులకు వచ్చిన మొత్తాల వివరాలు మండలాల వారీగా ఇలా ఉన్నాయి:2024-25 ఆర్థిక సంవత్సరం: అశ్వారావుపేట మండలంలో 9,838 సర్వీసులకు రూ 3,37,33,000; దమ్మపేట మండలంలో 10,239 సర్వీసులకు రూ 3,58,23,000.2025-26 ఆర్థిక సంవత్సరం: అశ్వారావుపేట మండలంలో 10,071 సర్వీసులకు రూ 2,95,32,000; దమ్మపేట మండలంలో 10,355 సర్వీసులకు రూ 3,16,78,000.

## దేవిప్రసన్న ప్రమాణ స్వీకారానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా తోట దేవిప్రసన్న ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమానికి జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైయ్యారు. డీసీసీ గా ప్రమాణ స్వీకారం చేసిన దేవిప్రసన్న కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా చైర్మన్ అల్లాడి నరసింహారావు, మండల అధ్యక్షులు మాలోత్ మంగిలాల్ నాయక్,అనంతారం సర్పంచ్ కొరసా రమేష్,ఓబీసీ మండల అధ్యక్షులు గోపు రామకృష్ణ (ఆర్ కె),మండల నాయకులు ఉసికెల వెంకటేశ్వర్లు, రామిశెట్టి నాగేశ్వరావు, కొలిపాక వెంకటేశ్వర్లు, మల్లం వీరభద్రం, ముతి నేని నరసింహారావు, అనిల్ కుమార్, వాంకడోత్ కిషన్, పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఖమ్మం సారధి నగర్ కు చెందిన ఎస్.కే. అతిర్ 48వ డివిజన్ పరిధిలో తమ ఇంటి ప్రక్కన అనధికారీకంగా కారం, పిండీ మిల్లు నడుపుతున్నారని, దీనివల్ల తమ ఇంట్లో కుటుంబ సభ్యులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, కాలనీ యందు ఉన్న ఈ మిల్లును మార్చాలని దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వైరా పట్టణం శాంతినగర్ కు చెందిన కే. వేంకటేశ్వర్లు తనకు 69 సంవత్సరాల వయస్సు ఉందని, వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన కే. రమేష్ సిద్ధారం గ్రామానికి సంబంధించిన రేషన్ షాప్ డీలర్ పోస్ట్ ఖాళీగా ఉన్నట్టు




తెలిసిందని, తనకు అర్హత ఉన్నందున ఆ పోస్ట్ మంజూరు చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు సబ్ కలెక్టర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.మధిర మండలం చిలుకూరి గ్రామ నివాసులు గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపును రద్దు చేయాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పారిశుద్ధ్యమే మొద్దటి కర్తవ్యం..

**-పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించిన సర్పంచ్ హీరాలాల్,గ్రామ సెక్రటరీ..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి జనవరి 12ఊసింగరేణి మండలంలోని భాగ్యనగర్ తండా గ్రామ పంచాయతీ గ్రామ పారిశుద్ధ్యమే ప్రథమ కర్తవ్యం అని భాగ్యనగర్ తండా సర్పంచ్ హిరాలాల్ అన్నారు.గ్రామ సర్పంచ్ బానోత్ హిరాలాల్ పంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్ గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలో ఉన్న రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తచెదారాలు,పిచ్చి మొక్కలను తొలగించి గ్రామస్తులకు పారిశుధ్యం పై అవగాహనను కలిగించారు.భాగ్యనగర్ పంచాయతీ గ్రామస్తులు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడకు వేయకుండా తమకు సహకరించాలని గ్రామ పరిశుభ్రతకు మీ అందరి సహకారం కావాలని కోరారు. గ్రామ ప్రజలు లేని పక్షంలో ఎవరైన నిబంధనలను అతిక్రమించి ఇష్టానుసారంగా చెత్తచెదారాలను రోడ్లపై వేస్తే వారిపై చట్ట పరమైనచర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీబీజీ రామ్‌జీ వద్దు ఉపాధి గ్యారెంటీ కావాలి.. వ్యకాస

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణిటకారేపల్లి జనవరి 12ఊ సింగరేణి మండలంలోని ఉపాధీ దూరం చేసే వీబీజీ రామ్‌జీ వద్దని ఉపాధికి గ్యారంటీ ఇచ్చే ఈజీఎస్‌ను పునరుద్ధించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కేసగాని ఉపేందర్ డిమాండ్ చేశారు.సోమవారం వ్యకాస ఆధ్వర్యంలో వీబీజీ రాంజీను రద్దు చేసి మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధించాలని గ్రామపంచాయతీలో తీర్మానించాలని కోరుతూ కోమట్లగూడెం సర్పంచ్ ఎర్రిపోతు జయసుధకు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా కేసగాని ఉపేందర్ మాట్లాడుతూ వామపక్ష మద్దతు కేంద్ర యూపీఏ 1 ప్రభుత్వం 2005లో ఉపాధీ చట్టాన్ని తీసుకవచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా గ్రామీణ ప్రజలకు పని దొరకడం ఆవాస ప్రాంతల అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని కి తూట్లు పొడిచి స్కీమ్ పేరుతో పేదలకు అన్యాయం చేయాలని చూస్తుందన్నారు.దీనిని ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోమట్లగూడెం వార్డు సభ్యులు ఈసం వెంకటేశ్వర్లు, కేసగాని నీలిమ,కళ్యాణపు వెంకటేశ్వర్లు,నాగమణి, నిర్మల పాల్గొన్నారు.

# కంటికి అడ్డుగా కణితి నరకం చూస్తున్న చిన్నారి

**- సాయం కోసం పేద తల్లిదండ్రులు ఎదురుచూపులు.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



తమ కుమార్తె కంటి దగ్గర కణితి చస్త్ర చికిత్సకు సహాయం చేయాలని పేద తల్లిదండ్రులు దాతలను వేడుకుంటున్నారు. నాలుగు సంవత్సరాల వర్షిని అనే చిన్నారి కంటికి అడ్డుగా కణితి ఉండటంతో చిన్నారి నరకం చూస్తుంది. పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామానికి చెందిన కంచు నాగరాజు, తిరుపతమ్మ దంపతులు కూలి చేసుకుంటూ జీవిస్తున్నారు. వారికి నాలుగేండ్ల పాప వర్షిణికి వయసుతోపాటు ఒక కంటి పక్కన కణితి కూడా పెరుగుతూ వచ్చింది. మందులు వాడినప్పటికి కణితి తగ్గకపోవడం తో ఆపరేషన్ చేయాలనీ డాక్టర్ లు సూచించారు. దానికి 5 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. కూలి చేసుకుని జీవించే వాళ్ళ దగ్గర అంత మొత్తం డబ్బులు లేకపోవడంతో గ్రామంలో దాతలను ఆశ్రయించారు. గ్రామం లో కొంతమంది యువత కలిసి రూ. 66 వేల జమ చేసి మండల కాంగ్రెస్ నాయకుడు అలుగోజు చిన్న నరసింహ స్వామి ద్వారా సోమవారం నగదు అందజేశారు. ఎవరైనా దాతలు సాయం చేయాలనుకుంటే 9553095875 ఫోన్ పే నెంబర్ కు నగదు పంపగలరని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# అధైర్య పడకండి అండగా ఉంటాం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**- మిత్ర షోరూం కార్మికులు సమ్మెకు సంఘీభావం**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



అధైర్య పడవద్దు మీ సమస్య పరిష్కారం అయ్యే వరకు అండగా ఉంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండలోని మిత్ర కార్ షోరూమ్ ఎదుట కార్మికులు, ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది. దీనికి సిపిఐ జిల్లా సమితి, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కమ్యూనిస్టు పార్టీ కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలను చేసి సాధించిందన్నారు. కానీ ప్రస్తుత అధికార పాలకులు వీటిని నిర్వీర్యం చేస్తూ కార్మికుల పొట్ట ధ్వజమెత్తారు. వాస్తవానికి కార్మిక హక్కుల నిబంధనల ప్రకారం షోరూం ఎత్తివేయడం కుదరదని, అయినప్పటికీ ఈ విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. తక్షణమే పెండింగ్, వేతనం, బోనస్ ,ఇన్సెంటివులు, గ్రాటివిటీ చట్టబద్ధంగా వెంటనే చెల్లించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు . అలాగే ఉద్యోగులందరికీ ఉపాధి కల్పించాలన్నారు. లేనిపక్షంలో కార్మికుల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్ అందచేత..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి జనవరి 12ఊ మండలంలోని మాణిక్యారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రములో పిల్లలకు యూనిఫామ్స్ అంద చేయటము జరిగినది. ఈకార్యక్రమంలో మన సర్పంచ్ భూక్యా పద్మా వచ్చారు.ఉపసర్పంచ్ సునీత అంగన్వాడీ సూపర్వైజర్ ఠాగూర్ గీతాభాయ్ వార్డు నెంబర్ అజ్మీరా నగేష్ ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్ వసంత గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గాలిపటాల దుకాణాలలో పోలీసుల తనిఖీలు..

**-చైనా మాంజా విక్రయం వినియోగం వద్దు - ఎస్ఐ గోపి..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి జనవరి 12ఊ సింగరేణిలోని గాలి పటాల దుకాణాలలో కారేపల్లి ఎస్సై బైరు గోపీ ఆద్వర్యంలో పోలీసులు సోమవారం తనిఖీలు చేశారు.ప్రమాదకరంగా మారిన చైనా మాంజా విక్రయాలను పరిశీలించారు.ఎవరైనా విక్రయించినా వినియోగించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై గోపి హెచ్చరించారు.సంక్రాతి పండుగ సందర్భంగా గాలి పటాలను ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చైనా మాంజా చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా మనుషులకు పక్షులకు, గాయాలు కావడం జరుగుతుందనీ అన్నారు.చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

# పెనుబల్లిలో...రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్



- పోస్టర్లను ఆవిష్కరించిన సిఐ ముత్తిలింగం.
- యువత క్రీడల్లో రాణించాలని పిలుపు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

యువత బెట్టింగ్, గంజాయి, మద్యం వంటి మత్తు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలపై దృష్టి సారించి రాణించాలని సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగం పిలుపునిచ్చారు. ఫిబ్రవరి నెలలో 13, 14, 15 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్లను సీఐ ముత్తిలింగం సోమవారం ఆవిష్కరించారు. పెనుబల్లి మండల కేంద్రంలో రాష్ట్రస్థాయి కన్నీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ, సమాజంలో పెరుగుతున్న చెడు అలవాట్లకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కన్నీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 1 పోస్టర్‌ను సీఐ ముత్తిలింగం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ ముత్తిలింగం మాట్లాడుతూ, యువత బెట్టింగ్, గంజాయి, మద్యం వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందిస్తాయని అన్నారు. ఈ రాష్ట్రస్థాయి డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ను 6 ఓవర్ల నాకౌట్ విధానంలో ఒక్కొక్క జట్టుకు ఏడుగురు సభ్యులతో నిర్వహించనుండగా, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 60 జట్లు పాల్గొననున్నాయి. ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచే జట్టుకు ట్రోఫీతో పాటు రూ.40 వేలు, రన్నర్స్‌అప్ జట్టుకు రూ.20 వేలు నగదు బహుమతి ట్రోఫీ అందజేయనున్నారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్, ఉత్తమ బ్యాట్స్‌మన్, ఉత్తమ బౌలర్ అవార్డులు అందించి ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించనున్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాభిమానులు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ టోర్నమెంట్ యువతకు స్ఫూర్తినిచ్చే క్రీడా వేదికగా పెనుబల్లి క్రికెట్ టోర్నమెంట్ నిలువ నున్నదని నిర్వాహకులు తెలిపారు.

# యువతకు ఆదర్శం వివేకానందుడు

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రిన్సిపల్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు వివేకానందుడు యువతకు ఆదర్శమని వివేకానందుని బోధనలు పాటించిన యువత మానసికంగా శారీరకంగా దృఢంగా ఎదుగుతారని తెలుపుతూ బలమే జీవనం బలహీనతే మరణం అన్న వివేకానంద సూక్తులు గుర్తు చేసుకున్నారు. స్వామి వివేకానంద మానవుడు తన అంతరాత్మను తెలుసుకొని ఆత్మజ్ఞాని అవ్వాలని అంతర్ముఖుడైన మానవుడు ఉన్నతంగా ఎదుగుతాడని బోధించారని డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరిఅన్నారు. భారత జాతి గర్వించదగిన వ్యక్తి స్వామి వివేకానంద వారు విశ్వమత మహాసభలకు హాజరై భారత దేశ సనాతన ధర్మానికి ప్రతినిధిగా విశ్వ వేదిక పైన భారత దేశ కీర్తి పతాకను ఎగరవేసిన మహనీయుడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వివేకానంద నుండి నేర్చుకోవలసిన విషయాలు విద్యార్థి దశ నుండే తెలుసుకుంటే విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ప్రతిభావంతులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రతలో పాల్గొన్న సీతారామారావు

- ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....






ప్రభుత్వ జూనియర్ కళాశాల పెనుబల్లి ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరాల్లో భాగంగా సోమవారం రంగారావు బంజర్ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా స్వామి వివేకానంద 163 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జినుగు రత్నాకర్, వాలంటీర్లు వివేకనంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు డ్రైనేజీ కాలువలు, రోడ్లు, గ్రామ పరిసర ప్రాంతాలు శుభ్రం చేయడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కలిసి శ్రమదానంలో పాల్గొన్నారు. గ్రామాలలోని వీధులలో పరిసరాల శుభ్రత ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంబాబు, పూర్వ విద్యార్థులు నరేందర్, దత్తు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి మంత్రి తుమ్మల అధిక ప్రాధాన్యత

-CMRF చెక్కు పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ

ఖమ్మం, సూర్య కార్పొరేషన్ న్యూస్





స్థానిక 46వ డివిజన్ పరిధిలోని సారధి నగర్ కు చెందిన జవీ=ఖీ లబ్ధిదారైన ప్రొద్దుటూరు మంగమ్మ కు =ం.60,000/- విలువ గల జవీ=ఖీ చెక్కును కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ॥60,000/- మంజూరు చేయించడం జరిగిందని, పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ప్రజా సంక్షేమమే మంత్రి తుమ్మల అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు గారు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. పేద ప్రజలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర నాదీజ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు తొగరు భాస్కర్, దయ్యాల నాగేశ్వరరావు, ఎమ్మే రామకృష్ణ, మరాటి బీరేష్, జెట్ట కృష్ణయ్య, దేవర వెంకన్న, కాటం కొమురయ్య , వట్టికూటి ఉమాదేవి , మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, ాావీజ డైరెక్టర్ భోజెడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి విద్యార్థిని అభినందించిన డీఈవో

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



ఈనెల 7 8 9 తారీకుల్లో కామారెడ్డి పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో మన ఖమ్మం పట్టణానికి చెందిన త్రివేణి స్కూల్ విద్యార్థి హరి చరణ్ చేసినటువంటి ప్రాజెక్టు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సంపాదించింది, దీనికి సంబంధించి ఆ విద్యార్థిని ఆ విద్యార్థి గైడ్ టీచర్ అయినటువంటి సుధాకర్ గారిని అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ గారిని మన ఖమ్మం జిల్లా డీఈఓ మేడం గారు అభినందించారు, ఇట్టి కార్యక్రమంలో ఏఎంఓ ప్రభాకర్ రెడ్డి గారు డిఎస్ఓ శ్రీనివాస్ గారు మరియు ఎన్సిసి ఎంఎస్సి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ మరియు పాఠశాల ప్రిన్సిపల్ గారు పాల్గొన్నారు.

# మేరీమాత వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

వైరా సూర్య ఆర్ సి:--



వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు నందు మేరీమాత వార్షికోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేరీమాత ఆశీస్సులతో వైరా మున్సిపాలిటీ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మార్క్ఫెడ్ స్టేట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నరవునేనిపల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి, ధర్నా: రాజశేకర్, పనితి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా రహిత సమాజమే తెలంగాణ లక్ష్యం









**- ముందస్తు పరీక్షలపై అవగాహన కల్పిస్తాం**
**-చిన్నారులకు అవసరమైన సేవలను అందిస్తాం**
**- ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ రెహాన బేగం, సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్‌బాబు**
**-తెలంగాణాలో చిన్నారులకు అందుతున్న సేవలు బేష్**
**-జాతీయ తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.ఎస్.అరోరా**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

రాష్ట్రంలో తలసేమియా వ్యాధి బారిన పడుతున్న చిన్నారుల సంఖ్యను తగ్గించి భవిష్యత్తులో తలసేమియా రహిత సమాజం సాకారం చేసేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కృషి చేస్తుందని ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ రెహాన బేగం అన్నారు. సోమవారం ఖమ్మంలోని కోనార్క్ హోటల్‌లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ తలసేమియా వెల్ఫేర్ సొసైటీ వైద్యులు చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాట చేసిన కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ రెహాన బేగం మాట్లాడుతూ తలసేమియాను అరికట్టాలంటే వివాహానికి ముందే అవసరమైన పరీక్షలు చేయిస్తే ఉత్తమమని అన్నారు. త్వరలోనే ఐఎంఏ ఆధ్వర్యంలో గైనాకలజిస్ట్, పిల్లల వైద్యులకు కలిసి ఓ సెమినార్ నిర్వహిస్తామని, ప్రత్యేకంగా తలసేమియాపై అవగాహన కల్పించేలా ఈ సదస్సు ఉంటుందన్నారు. వివాహానికి ముందే వైద్య పరీక్షలు చేయించేలా గైనకాలజిస్ట్‌లకు సూచనలు చేస్తామని అన్నారు. జిల్లాలోని తలసేమియా చిన్నారులకు అవసరమైన సేవలను ఐఎంఏ ద్వారా అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఖమ్మం సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్‌బాబు మాట్లాడుతూ చిన్నారులకు అవసరమైన సేవలను అందించేందుకు పోలీస్ శాఖ నుండి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రక్తంతో పాటు ఇతర సేవలను అందిస్తామని తెలిపారు.

**--చిన్నారులకు అందుతున్న సేవలు బేష్..-- డాక్టర్ జె.ఎస్.అరోరా**

తెలంగాణలో తలసేమియా చిన్నారులకు అందుతున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని జాతీయ తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.ఎస్.అరోరా అన్నారు. గతంతో పోలిస్తే చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు మెరుగ్గా ఉన్నాయని అన్నారు. ఖమ్మంలో చిన్నారులను పరీక్షించామని, వారికి సంకల్ప సంస్థ నుండి అందుతున్న సేవలు చాలా బాగున్నాయని అన్నారు. సమయానికి రక్తం, మందులు అందించడం, వైద్య పరీక్షలు చేయించి తగిన చికిత్స చేయించడం వలన చిన్నారుల్లో ఎదుగుదల కనిపిస్తుందన్నారు. తల్లిదండ్రులు వైద్యులు, సంస్థ సూచనల ప్రకారం రక్తం, మందులు అందించాలని సూచించారు. సంస్థ ఫౌండర్ పి.అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, డాక్టర్ నరేష్, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, బాధ్యులు పి.రవిచందర్, పి.ఉదయ్ భాస్కర్, పి.వంశీకిరీటి పాల్గొన్నారు.

# పేదల ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్- బండారు**





**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామం బీసీ కాలనీలోని తాళ్లూరి అన్నపూర్ణమ్మ కు చెందిన ఇంద్రమ్మ ఇల్లు సోమవారం మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, గ్రామ సర్పంచ్ బలుసుపాటి. జయరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యన్నం పిచ్చిరెడ్డి, చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క మల్లు చొరవతో 3000 మంది లబ్ధిదారులకు ఇంద్రమ్మ ఇళ్లను మంజూరు చేశారు. ఒక్కో ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వటం వల్ల ప్రతి పేదవాడు ఇల్లు కట్టుకునే అవకాశం కలిగిందని అన్నారు. వచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇల్లు కూడా మంజూరు అవుతాయని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తారని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు కల నెరవేరిందని ఇందిరమ్మ రాజ్యముతో మాకు ఇంటి తో పాటు ఉచిత విద్యుత్ కూడా ఇచ్చినందుకు బట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలియజేసి సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ డైరెక్టర్ వేమిరెడ్డి వెంకట రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాణాల. భార్గవ్ మోహన్ రావు,మిద్దె. ప్రసాదు, తాళ్లూరి .నాగరాజు, వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాదినేని "నికిత" పుట్టినరోజు వేడుకలు

**-పలు సేవా కార్యక్రమాలు, -వృద్ధులను ఆదుకోవాలి మాదినేని సునీత**




**వైరాసూర్య ఆర్సి :--**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతుల కుమార్తె నికిత పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైరా వరసిద్ధి వినాయక మందిరంలో గో పూజలు నిర్వహించి నిరుపేద మహిళలకు నిత్యఅవసర సరుకులు పంపిణీ గోవులకు దాన అందించారు. అనంతరం వైరా సాయిబాబా మందిరంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 15 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు గొల్లపూడి వృద్ధుల విశ్వాస గృహం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాదినేని సునీత మాట్లాడుతూ వృద్ధులను చిన్న పిల్లలతో సమానంగా చూడాలని వారికి కావలసిన వైద్య సేవలు సకాలంలో అందించి వారి ఆరోగ్యానికి తోడ్పడాలని ఆశ్రమ నిర్వాహకులకు సూచించారు చలికాలంలో చలిని తట్టుకునేందుకు వృద్ధులకు దుపట్లను అందించమని తెలిపారు గతంలో కూడా ప్రతి సంవత్సరం వింటర్లో వృద్ధులనుఆదుకొని దుప్పట్లును అందించామని తెలిపారు. అనంతరం నికిత పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్బు కోశాధికారి గద్దెనీరజ క్లబ్ సభ్యులు నల్లమోతు లక్ష్మీనారాయణ పుప్పాల అనంతరామయ్య రంగా సత్యనారాయణ చింతలపూడి వెంకటేశ్వరరావు మాదినేని లక్ష్మణరావు నాగరాణి మాదినేని రామనారాయణ నాగమణి మాదినేని హారిక పాల్గొన్నారు.

# వైరా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సందడిగా సాగిన ముగ్గుల పోటీలు



**వైరా సూర్య ఆర్సి :--**

వైరా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్,సంతూర్ డిస్ట్రిబ్యూటర్ వనమా వెంకటేష్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వైరా గాంధీ చౌక్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది.. అత్యధిక సంఖ్యలో 80 మంది మహిళలు విద్యార్థులు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు.. సంక్రాంతి సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే విధంగా రంగులతో ముగ్గులు వేశారు.. వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వర రావు అధ్యక్షత వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎస్సై పుష్పాల రామారావు హాజరై మాట్లాడుతూ.. సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగ అని.. సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరాలకు కొనసాగించేందుకై వాటి విశిష్టతను చాటి చెప్పేందుకు ఇటువంటి ముగ్గులు పోటీలు నిర్వహించటం ఎంతో అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు.. సంతూర్ వారి సహకారంతో ఈ ముగ్గులు పోటీలు నిర్వహించడంతో కొంత ప్రత్యేకతను సంతరించుకుంది.. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి సంతూర్ సబ్బును అందిస్తూ.. ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా సాగేందుకు కృషి చేశారు.. ఈ ముగ్గులు పోటీల్లో మొదటి బహుమతి స్వప్న కు ట్రాలీ సూట్ కేసు, రెండో బహుమతి గుడిపుడి లీలావతి కు డిన్నర్ సెట్,మూడో బహుమతి మరో డిన్నర్ సెట్ ను టి.జానకి అందజేశారు . అంతేకాక 10 కన్సలేషన్ బహుమతులను నిర్వాహకులు అందించారు.. డాక్టర్ పెరుమాళ్ళ ఆశాజ్యోతి, దంత వైద్యులు బత్తుల రాజేశ్వరి, ఉపాధ్యాయులు ఇంద్రాణి లు ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు.. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమ విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకలు శ్రీనివాసరావు ( వాసు)) ఆర్యవైశ్య మండల పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ దారా కృష్ణ, ఆర్యవైశ్య మహిళ విభాగం నాయకులు బొగ్గవరపు సునీత, అనుమోలు కృష్ణకుమారి వాసవి వనిత క్లబ్ మిట్టపల్లి మహాలక్ష్మి ఉపాధ్యక్షులు వనమా జ్యోతి వాసవి డైమండ్ క్లబ్ అధ్యక్షులు నంబూరు శ్రీనివాసరావు వనమా సూరి రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యబాబు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ గజ్జల కృష్ణమూర్తి మిట్టపల్లి రమణ కొల్లా రాంబాబు మిట్టపల్లి నాగేశ్వరరావు కొమిరిశెట్టి శ్రీధర్ కొనతాలపల్లి సుబ్బారావు వనమా చరిష్మా కొప్పురావురీ సుమంత్ ఎండ్రపుడి శంకర్ తెల్లాకుల సందీప్ వేముల కిషోర్ రాయల అన్నపూర్ణ రంగా సింహాద్రి సుగ్గల మాధవి వజినే పల్లి రవి , వజినేపల్లి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు..

# స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి...

**-జిల్లా పరిషత్ సీఈవో - ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి...**

**-ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు ..**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన స్వామి వివేకానంద జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా పరిషత్ సీఈవో (ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ) అధికారి బి. నాగలక్ష్మి అన్నారు.మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సోమవారం హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మి అధ్యక్షతన స్వామి వివేకానంద 164వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ సీఈవో బి నాగలక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచానికి భారత్ దేశం ఆధ్యాత్మిక విలువలను చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని, ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిస్తాయన్నారు. ఆయన జయంతిని 1985 నుండి భారత ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహిస్తుందని, నేటి యువత అతని ఆదర్శంగా తీసుకొలన్నారు. అనంతరం స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. జిల్లా గ్రంథలయ చైర్మన్ వీరబాబు మాట్లాడుతూ గ్రామీణ గిరిజన ప్రాంతం, పంచాయతీ కార్యాలయంలో హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు మినీ గ్రంథలయం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని, నిరుద్యోగ యువతకు అవసరమైన ఉద్యోగ స్టడీ మెటీరియల్ ఏర్పాటు చేస్తానని, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహాయ సహకారాలతో మండల కేంద్రంలో గ్రంథాలయ భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గంటా ప్రతాప్, సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి, మహాత్మ జ్యోతి రావు బాపూలే బీసీ గురుకులం ప్రత్యేక అధికారి షేక్ బురన్, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి శారద, రాజాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా భాస్కర్ రావు, ధారావత్ రమేష్, ఉప సర్పంచ్ మారగాని అశోక్, పెంట్లం సర్పంచ్





కారం శివ - ఉప సర్పంచ్ టి వస్రం, పంచాయతీ కార్యదర్శి యూనిస్ ఖాన్, వార్డు సభ్యులు, ఎమ్మెస్సార్ యూత్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# పులిపాటి నగర్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం నగరం లోని మమతా రోడ్డుపై గల పులిపాటి నగర్--2, 20వ డివిజన్ పరిధిలో పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా ముగిశాయి. వీక్షకులను ఆకట్టుకునే విధంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణంలో కనీవినీ ఎరుగని రీతిలో సుమారు 326 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు.ఈ ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రథమ బహుమతిగా రూ.5,000, ద్వితీయ బహుమతిగా రూ.3,000, తృతీయ బహుమతిగా రూ.2,000 నగదు బహుమతులు ప్రకటించారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ బహుమతులను రిపబ్లిక్ డే సందర్భంగా, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదుగా, తుమ్మల యుగంధర్ ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా అందజేయనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ముగ్గుల పోటీలు సాంప్రదాయ సాంస్కృతిని కాపాడడమే కాకుండా మహిళల్లో ఐక్యతను, సామాజిక అనుబంధాన్ని మరింత బలోపేతం చేశాయని తెలిపారు. అంచనాలకు మించి మహిళలు పాల్గొనడంతో కార్యక్రమం ఘన విజయాన్ని సాధించిందని పేర్కొంటూ, సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు



తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు డాక్టర్ పులిపాటి ప్రసాద్, యర్నాటి కోటేశ్వరరావు, ఎర్రబోతుల వెంకటేశ్వర రెడ్డి, మంగపతి వీరారెడ్డి, పట్నాయక్ వెంకటేశ్వర్లు, చింతలపూడి పైడిపల్లి నాగేశ్వరరావు, రామచంద్ర రావు, వీరభద్రరావు, కిలారు నీరజ, బైరెడ్డి శ్రీలత, పుల్లయ్య వెంకటేశ్వరరావు, పీవీ సత్యనారాయణ, తుమ్మటి ప్రభాకర్ రెడ్డి, కొంగర మాధవరావు, సుధాకర్ పుల్లారెడ్డి, పాలవాయి వెంకటేశ్వర్లు, తూను గుంట్ల సంతోష్ చక్రవర్తి, సిద్ధంశెట్టి శ్రీకాంత్, కోదుమూరు భద్రయ్య, కొదుమూరు జగన్నాథం, కొంకిమళ్ళ మృత్యుంజయ గుప్త, గుమ్మడవెల్లి శ్రీనివాస్, మాశెట్టి వరప్రసాద్, కాజా వెంకటేశ్వర్లు, వందనపు సామ్రాట్ గుప్తా, పైడిపల్లి నాగేశ్వర రావు,రామ చంద్రయ్య,జగన్నాథం పులిపాటి నగర్ ప్రాంతవాసులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే మా ధ్యేయం

**-అభివృద్ధి దిశగా కమలాపురం**

**-రూ,20 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులు**

**-శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం.**



**మణుగూరుఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-**
గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం నిత్యం శ్రమిస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మురుగు నీటి సమస్య కు శాశ్వత పరిష్కారం దిశగా కమలాపురం గ్రామంలో రూ 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న డ్రైనేజీల పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు.గ్రామాల అభివృద్ధిలో రాజీ ఉండదని,మౌలిక సదుపాయాలే తమ పాలన పునాదన్నారు. పెండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజల కు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద రావు, డిప్యూటీ తాసిల్దార్ రామారావు,పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పిరినాకి నవీన్,శివ సైదులు,శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు,మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో 37వ డివిజన్లో ముగ్గుల పోటీలు



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :**
భారతీయ జనతా పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మార్తి వీరభద్ర ప్రసాద్ శర్మ, ఆధ్వర్యంలో బొమ్మిడి వారి వీధి వల్లాల వారి వీధి కమాన్ బజార్, కస్బా బజార్, అజీజ్ గల్లీ లోని స్థానికులకు సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మార్తి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ వేదభూమి, ధర్మ భూమి, కర్మభూమి అని విఖ్యాతి చెందిన మన భారత దేశంలో మనకు ప్రధానంగా ప్రత్యక్ష ఆరాధ్యదైవం సూర్య భగవానుడని ఆ సూర్యభగవానుడు ధనస్సు రాశి లోనుండి మకర రాశిలోకి ప్రవేశించే పెద్ద పండుగ మకర సంక్రాంతి అని వ్యవసాయం ప్రధాన మైన మన దేశంలో పండిన పంటలు ఇంటికి వచ్చే కాలం ఈ సంక్రమణంలో రైతులు అన్ని వర్గాల ప్రజలు ఈ సంక్రాంతి పండుగ జరుపుకుంటారని తెలిపారు. ఇళ్ళ ముందు ఆలకరణలో ప్రధాన భాగం రంగవల్లి అని దీన్ని ముగ్గు వేయడమని అంటారు. రకరకాల రంగులతో రంగవల్లులు దిద్ది ఆవుపేడతో గొబ్బెమ్మలను పెట్టి తరతరాలుగా వస్తున్న సాంప్రదాయంలో మహిళలదే ముఖ్య పాత్ర అని స్త్రీలు తమ నైపుణ్యాన్ని ముగ్గుల ద్వారా ప్రదర్శించే పండుగే ఈ సంక్రాంతి అని సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపారు.సీనియర్ నాయకులు గెంటాల విద్యాసాగర్, మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా 37 వ డివిజన్ లో ముగ్గుల పోటీలు బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ మాట్లాడుతూ మార్తి వీరభద్ర ప్రసాద్ శర్మ అనేకానేక సాంస్కృతిక కార్యక్రమాలు చేయడంలో ముందుంటారని ప్రజా సేవకే తన జీవితం ధార పోయడం ఆయన కర్తవ్యం గా భావిస్తూ వస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు మందా సరస్వతి, బి.జె. పి నాయకులు బోయినపల్లి చంద్రశేఖర్, బలవంత్ పురోహిత్, సూర విష్ణు, గుర్రాల నాగేందర్, గడ్డం అశోక్ గౌడ్, పిల్లల మర్రి వెంకట్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఇమామ్ కుటుంబానికి అండగా ఉంటాం

**- మాజీ ప్రిన్సిపల్ వెంకట్రావు**



**ఇల్లందు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)-**
ఇల్లందు డిగ్రీ కళాశాల అంబేద్కర్ యూనివర్సిటీ విభాగంలో అటెండర్ గా పనిచేస్తున్న షేక్ ఇమామ్ ఇటీవల ఆకస్మిక మృతి తమను కలిచివేసిందని, ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండమని ఇల్లందు జూనియర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ పరుచూరి వెంకట్రావు అన్నారు. ఈ సందర్భంగా ఇమామ్ కుటుంబ సభ్యులను ఆయనతోపాటు విద్యార్థి, ఆఫీస్ బృందం పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెండేకట్ల యాదయ్య, మధు, విజయ్, ఆఫీస్ సిబ్బంది భూపాల్, రాములు, బాబ్జి పాల్గొన్నారు.

# సాగు ఖర్చులు తగ్గుతూ రైతులకు ఆదాయం పెరగాలి...




**– రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**–రైతులు అవసరం మేరకే యూరియా వినియోగించాలి**
**–భూసారం కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యత**
**–చింతగుర్తి గ్రామంలో బేయర్స్ కంపెనీ వ్యవసాయ డ్రోన్ లను ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సాగు ఖర్చులు తగ్గుతూ ఆదాయం పెరిగేలా నూతన పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి, సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో బేయర్స్ కంపెనీ వ్యవసాయ డ్రోన్ లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ డ్రోన్ వినియోగించి పురుగుల మందులు మోతాదులో మాత్రమే చల్లడం ద్వారా భూసారం పెరుగుతుందని, యూరియా వినియోగం తగ్గుతుందని పంటల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. కెమికల్స్ ఉన్న ఎరువులు వాడకం అధికం కావడం వల్ల పురుగుల మందులు అవసరం ఉంటుందని, రైతులు క్రమ పద్ధతిలో సహజ పద్ధతులలో సాగు చేయడం వైపు దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. బోగస్ కంపెనీలు హెచ్.డి. విత్తనాల పేరిట నకిలీ విత్తనాలు రైతులకు అందించడం వల్ల చాలా నష్టపోతున్నారని మంత్రి తెలిపారు. వ్యవసాయ డ్రోన్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు శిక్షణ అందించి, వారికి సబ్సిడీపై అందించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని అన్నారు. శాటిలైట్ వినియోగించుకుంటూ తెగులు ఎక్కడ ఉందో గుర్తించి అక్కడ మాత్రమే పురుగుల మందు వినియోగించేలా పైలెట్ ప్రాజెక్టు అగ్రి వాస్ కంపెనీతో అమలు చేస్తున్నామని అన్నారు. మన పంట పొలాల ఆరోగ్య పరిస్థితుల గురించి రైతులు తెలుసుకోవాలని అన్నారు. సాయిల్ టెస్టింగ్ రికార్డులను అప్ డేట్ చేస్తూ ప్రతి రైతుకు వివరాలు అందించే విధానం ప్రవేశపెడుతున్నామని అన్నారు. రైతులు వ్యవసాయ ఖర్చులు తగ్గించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పంట నాట్లు వేయడం, పురుగుల మందు చల్లడం వంటి అనేక రకాలుగా వ్యవసాయ డ్రోన్ వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు అధికంగా యూరియా వాడితే పంట పండే శక్తి భూమి కోల్పోతుందని, దీనిని రైతులు దృష్టిలో ఉంచుకోవాలని, ప్రతి రైతు తమ భూమి యొక్క ఆరోగ్య పరిస్థితి మెరుగు పర్చుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని, కొంతమంది రైతులు ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల యూరియా వినియోగిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇదే పద్ధతి కొనసాగిస్తే భవిష్యత్తులో ఆ భూములలో గడ్డి కూడా మొలవదని, రైతులను నాశనం చేసే రాజకీయాలు మనకు అవసరం లేదని అన్నారు. ఎరువుల ధరలు క్రమబద్ధీకరణ ఉండాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందని, కాంప్లెక్స్ ధర 1800,యూరియా ధర 260 ఉండటంతో అధికంగా యూరియా వాడటం జరుగుతుందని అన్నారు. రైతులు యూరియా అవసరానికి మించి వినియోగించకుండా అధికారులు ఎప్పటి కప్పుడు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. మన దగ్గర చిన్న, సన్నకారు రైతులే అధికంగా ఉంటారని, వారికి అనుగుణంగా వ్యవసాయ సాంకేతికత వచ్చే విధంగా కంపెనీలు కృషి చేయాలని మంత్రి తెలిపారు. వరి, పత్తి, మిర్చి పంటల సాగులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో కొనసాగుతుందని, భవిష్యత్తులో మన భూమి భూసారం కోల్పోకుండా కాపాడుకుంటూ వ్యవసాయం కొనసాగించాలని మంత్రి పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా పంట దిగుబడులు పెరుగుతున్నా యని అన్నారు. వ్యవసాయ సాగులో యూరియా, పురుగుల మందు వాడకం చాలా తగ్గించాలని అదనపు కలెక్టర్ సూచించారు. డ్రోన్ ల ద్వారా వ్యవసాయ రంగంలో ఎటువంటి లాభాలు ఉంటాయి అనే అంశాలను రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటా మని అన్నారు. డ్రోన్ వినియోగం ద్వారా కూలీల కొరత సమస్య తగ్గుతుందని, ఎంత అవసరమో అంతే యూరియా పొలాల్లో వాడటం వల్ల మన భూముల సారం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, చింతగుర్తి సర్పంచ్ ప్రియాంక, బైయర్ కంపెనీ ప్రతినిధులు నాయుడు, శివానంద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







## గద్దలగూడెం సర్పంచ్ కుటుంబానికి సన్మానం

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
మండలంలోని గద్దలగూడెం గ్రామ సర్పంచ్ భూక్యా సునీత రామ్ లాల్ కుటుంబాన్ని ఆర్ ఆర్ ఆర్ (ట్రిబులార్)డెవలపర్స్ చైర్మన్ వై సైదులు,సంస్థకు సంబంధించిన పలువురు సర్పంచ్ కుటుంబాన్ని సన్మానించారు.సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన వారు అభినందిస్తూ సంఘ సేవ,సామాజిక ఆలోచన వున్నవారు మాత్రమే గ్రామ అభివృద్ధికి దోహదపడతాయని అలాశీటి ఆలోచన వున్న మీరు! అన్ని రాజకీయపార్టీలు వారిని కలుపుకొని గ్రామ అభివృద్ధి కృషిచేయాలని అన్నారు. రామ్ లాల్ కి శాలువాలు కప్పి సన్మానించి వారిలో ఉడుము.రమేష్,కే. సత్యనారాయణ,తమ్మిశెట్టి పరుశురాం,ట్రిబులార్ డైరెక్టర్స్ జరుపుల విజేందర్,రవి,మార్కపూర్ లింగయ్య,శ్రీనివాసరావు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా ఖమ్మం ఇల్లందు క్రాస్ రోడ్డులోని స్వామి వివేకానంద విగ్రహానికి బి.జే.పి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసు దేవరావు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. "లేచి నిలబడు, లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగవద్దు" అనే వివేకానంద సందేశాన్ని స్మరించుకుంటూ, యువతలో ఆత్మవిశ్వాసం, పట్టుదల, దేశభక్తి భావాలు పెంపొందించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.ప్రపంచ సర్వమత సమ్మేళనంలో భారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానందుల మహత్తును వివరించారు.భారతదేశాన్ని తక్కువగా చూసే వారి కళ్ళు తెరిపించిన ఆయన ఆలోచనలు విద్యార్థుల్లో గర్వభావాన్ని నింపాయి అన్నారు.అదేవిధంగా వైరా రోడ్డు లోని వీఐహెచ్ఇ సిటీ క్యాంపస్‌లో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించి, స్వామివారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఇంట్యూషన్ ప్రోగ్రాం విద్యార్థులకు స్వామి వివేకానందుల జీవితం, ఆలోచనలు, భారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఆయన మహత్తు గురించి అవగాహన కల్పించారు. వీఐహెచ్ఇ గురుదక్షిణ క్యాంపస్, పోలేపల్లి నందు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడంతో పాటు, వీఐహెచ్ఇ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ పొందుతున్న వారిని ఉద్దేశించి మాట్లాడారు.యువతే దేశ భవిష్యత్తు అని నమ్మిన స్వామి వివేకానంద ఆదర్శాలను ప్రతి ఒక్కరూ జీవితంలో అమలు చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బోనాల రామకృష్ణ వీఐహెచ్ఇ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జయంత్ లాల్ పటేల్, కేశవ్ లాల్ పటేల్,నున్న రవికుమార్, వెంకటనారాయణ, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ ఎన్నికల్లో టిడిపి సత్తా చాటుదాం



**కల్లూరు జనవరి12(సూర్య న్యూస్)**
. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో టిడిపి సత్తా చాటుదాం అని రాష్ట్ర ,జిల్లా టిడిపి నాయకులు స్పష్టం చేశారు.అధిష్టానం ఆదేశాల మేరకు సోమవారం కల్లూరులో మున్సిపాలిటీ స్థాయిలో టిడిపి మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు కాకర్ల రంగారావు, జాస్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో పలు ప్రాంతాల్లో టిడిపి అభ్యర్థులు బరిలో ఉండి విజయం సాధించారని అన్నారు. అదే స్ఫూర్తితో రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఏపీ ముఖ్యమంత్రి,, నారా చంద్రబాబునాయుడు కూడా రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ అభ్యర్థులు బరిలో ఉండేలా సానుకూలంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన నేత కూడా బీఫారాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, అదే క్రమంలో టిడిపి కూడా ఎన్నికల పోటీచేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుందన్నారు. జనవరి 18న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా తెలుగుదేశం పార్టీ పరంగా పార్టీ పురభివృద్ధికి విస్తృత కార్యక్రమాలు చేపట్టి ప్రజలలోకి వెళ్లాలని ఈ సందర్భంగా నిర్ణయించినట్లు చెప్పారు. తెలంగాణ ప్రాంతంలో కూడా టిడిపి బలంగా ఉందని, అదే స్ఫూర్తితో రాజకీయంగా తమ బలాన్ని కూడా నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు . .రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు వ్యవహరించాల్సిన కార్యాచరణ పై నాయకులు దిశా నిర్దేశం చేశారు. గత గ్రామపంచాయతీ ఎన్నికల కంటే రెట్టింపు ఉత్సాహంతో మున్సిపాలిటీ ఎన్నికల్లో ఐకమత్యంగా టిడిపి శ్రేణులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , అభిమానులు డాక్టర్ పి రాధాకృష్ణ మూర్తి,మాజీ ఎంపీటీసీ పొట్రూ శ్రీనివాసరావు,టౌన్ అధ్యక్షులు కట్టా గోపాలరావు,నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తరితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు

## -ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులను ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-**

మండలంలోని కాకర్ల గ్రామంలో కంపసాటి నాగేంద్ర,దాసోజు శైలజ లకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా సోమవారం స్లాబ్ పనులను కాకర్ల మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నెకంటి సతీష్ కుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగనున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి విశేషా స్పందన వస్తుందన్నారు. గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని,ఇండ్ల నిర్మాణాలకు విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదును కాంగ్రెస్ ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ నిరంతరమైందని,అర్హులైన ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో ఇండ్లు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని మాజీ ఎంపీటీసీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల గ్రామ సర్పంచ్ భూక్యా బుల్లి,ఉపసర్పంచ్ రాచబంటి కోటేశ్వరరావు,మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ,మండల నాయకులు చేరుకుమల్లి



నవీన్,పాతర్లపాటి వెంకయ్య,బానోత్ దశరథ్, లచ్చిరాం,గుగులోత్ నరసింహ,మిరియల ఫ్రాన్సిస్,కుంటిగొర్ల రాము,నాగరాజు,సున్నం ప్రసాద్,దాసోజు బ్రహ్మంచిమాట వెంకటేశ్వర్లు,ఎరిదేశి వెంకటేష్, కంపసాటి చిన్న కృష్ణయ్య వెంకన్న, ముక్తేశ్వరరావు, చిన్న పాపారావు,హుస్సేన్,రొయ్యల సాయి, ఉదారి రాము,మద్దిబోయిన గోపాలరావు,రొడ్డ సతీష్, సోబ్బని వెంకన్న, పాముల రామనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# హెవీ వాహనాల డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమాలను పాటించాలి

## -మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య

## -లారీ డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు..

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)**



మండలంలోని లక్ష్మీపురం హుడ్ యార్డ్ లో భద్రాచలం రవాణా శాఖ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం రవాణా శాఖ మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ లారీ డ్రైవర్లు సుదూర ప్రాంతాలకు గంటలు, రోజులు తరబడి నిరంతరంగా డ్రైవింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సాధారణంగా రోడ్డు ప్రమాదాలలో లారీ డ్రైవర్లు ప్రాణాలు కోల్పోవడం అరుదైనప్పటికీ, పాదచారులు, సైక్లిస్టులు, ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, నాలుగు చక్రాల వాహనాలలో ప్రయాణించే డ్రైవర్లు మరియు ప్రయాణికులు ఎంతోమంది విలువైన ప్రాణాలు కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తు చేశారు. అందువల్ల హెవీ వాహనాల డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రతా మరియు ట్రాఫిక్ నియమాలను కట్టుబాటుగా పాటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అదేవిధంగా, డ్యూటీ అనంతరం లారీ డ్రైవర్లు కూడా సాధారణ ప్రజల మాదిరిగానే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, కార్ డ్రైవర్లుగా మారుతారని, అప్పుడు కూడా అదే విధంగా ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్లు ఫారూక్ , రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు తమ వ్యక్తిగత అలవాట్లు, ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చని అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో కానిస్టేబుల్ ప్రవీణ్, సిబ్బంది భీముడుతో పాటు సుమారు 80 మంది లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఆళ్లపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధిలో మరో అడుగు

## -లక్ష్మీపురంలో సీసీ రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ పనులు

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



ఆళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామపంచాయతీ అభివృద్ధిలో భాగంగా గ్రామంలోని సీసీ రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వాసం సుష్మిత, ఉపసర్పంచ్ ఎస్.డి. ఆరీఫ్, పంచాయతీ సెక్రటరీ శిరీష, వార్డు నెంబర్ సభ్యులు పూనెం మంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసం శ్రీకాంత్, గ్రామ పెద్దలు ఎట్టి రాంబాబు, గోగ్గేల క్రిష పాల్గొని పనులను పర్యవేక్షించారు. గ్రామంలో ఎన్నో ఏళ్లుగా సీసీ రోడ్డు ప్రక్క భాగాలు లోతట్టుగా ఉండటంతో ప్రమాదాలకు గురవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన పంచాయతీ సర్పంచ్ అధికారం చేపట్టిన వెంటనే స్పందించి, ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు సీసీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న గుంతల్లో గ్రావెల్ పోయింపు పనులను చేపట్టారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సహకారం అందించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాసం సుష్మిత మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. పారిశుధ్యం, వీధిలైట్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొంటూ ప్రజలంతా అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని కోరారు.

# జాతీయ కబడ్డీ పోటీల్లో... పోలీసుల సేవలు

## -జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-**

జాతీయ స్థాయి అండర్-17 బాలుర కబడ్డీ పోటీల విజయవంతానికి మణుగూరు,పినపాక పోలీసులు తమ వంతు బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏడూళ్ల బయ్యారంలో నిర్వహించిన ఈ పోటీల భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ



రోహిత్ రాజు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ప్రారంభ వేడుకలకు వచ్చి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. మణుగూరు డిఎస్పీ వంగ రవీందర్ రెడ్డి నేతృత్వంలో మణుగూరు, ఏడూళ్ల బయ్యారం సిఐ లు పాటి నాగబాబు, కె.వెంకటేశ్వరరావులు ఎస్సైలు నగేష్,శ్రావణ్, సురేష్,పివిఎన్ రావు లు తమ సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా రక్షణ కల్పించారు.

# మర్కోడు రేగళ్ల గుట్ట బాటకు తాత్కాలిక మరమత్తులు

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



మర్కోడు నుంచి కరకగూడెం వెళ్లే రహదారి మధ్యలోని గుట్ట బాటకు మోక్షం కలిగింది. మేడారం జాతర ప్రారంభం కాబోతుండటంతో అనేకమంది భక్తులు ఈ రహదారి గుండా ప్రయాణాలు సాగిస్తారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలు అనుసారం మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల సమన్వయంతో మర్కోడు రేగళ్ల రహదారికి మరమ్మత్తులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాఘవపురం సర్పంచ్ రామనరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, మర్కోడు గ్రామ సర్పంచ్ సుతారి రమాదేవి,ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్, వార్డు మెంబర్ రామారావు, మండల నాయకులు సుతారి కృష్ణ,రాము,శేఖర్,మల్లేష్, సంతోష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలో ప్రత్యేక వైద్య శిబిరం

## -ఎర్రగుంట పీహెచ్సీ వైద్యాధికారి ప్రియంక..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ నాగభూషణం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం భారతదేశాన్ని 2025 క్షయ రహితంగా మార్చే లక్ష్యంతో టీబి ముక్తభారత అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, తద్వారా గ్రామంలో మొబైల్ ఎక్రే ద్వారా పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యాధునిక మొబైల్ ఎక్రే మిషన్ ద్వారా గ్రామంలో 60 మందికి ఎక్రే పరీక్షలు నిర్వహించగా 15 మందిని ప్రాథమిక టీబి అనుమానితుల కేసులుగా గుర్తించినట్లు తెలిపారు. ఆకలి తగ్గటం, రెండు వారాలకు పైగా దగ్గు ఉండటం, రాత్రిపూట చెమటలు పట్టడం దగ్గినప్పుడు కళ్లెంలో రక్తం పడటం లేదా ఛాతిలో నొప్పి రావడం లాంటి లక్షణాలు ఉన్నవారు కళ్లెం రక్త పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ వారికి మందుల పంపిణీ అందజేస్తామని, నిక్షయ్ పోర్టల్ ద్వారా రోగులకు పోషకాహారం కోసం ప్రభుత్వం ప్రతినెలా రూ 500 ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, వైద్య సిబ్బంది వాణి, ఎస్తర్ రాణి, జయలక్ష్మి, ప్రకాష్ రావు, రామదాసు, మొబైల్ ఎక్రే టెక్నీషియన్ సాయి కృష్ణ, టీబి సూపర్వైజర్ వెంకట్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-**



మణుగూరు అంబేద్కర్ సెంటర్ పరిధిలోని రేణుకా చౌదరి క్యాంప్ కార్యాలయంలో శౌర్యంలో ధైర్య సాహసాలను పునికి పుచ్చుకున్న ఇందిరా గాంధీ మనవరాలు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, మహిళా సీనియర్ నాయకులు ఎండి షబానా కోరి శ్యామల, దేరంగుల సుజాత,కన్నాపురం వసంత, రెడ్డి బోయిన రేణుక, డాకురి సౌజన్య, బడిశా పార్వతి, సీనియర్ నాయకులు ఎండీ షరీఫ్, సత్యనారాయణ సోషల్ మీడియా తదితరులు పాల్గొన్నారు.